(కథ)

# విసంతాల కోసన జీవితం

(గత సంచిక తరువాయి)

## ''రంగనాధం బాధపడుతున్నావా? నిన్ను ఇబ్బంది పెట్టాలని కాదు నే చెప్పింది' నొచ్చుకుంటున్నట్లుగా అన్నాడు ముకుందరావు.

''లేదు ముకుందా. లేదు. నే బాధపడటం లేదు. మిత్రధర్మంగా నా శ్రేయస్సు కోరే అంతగా చెప్పావు. నేను ఆలోచించేది ఆ విషయం కాదు ముకుందా. భార్యా విహీనుడి బ్రతుకు. అందునా జీవిత చరమ సంధ్యలో ఎంత దుర్భరంగా ఉంటుంది? ఎంతగా మనిషిని ఏకాకిని చేసి ఏడిపిస్తుంది? ఈ అవస్థ శత్రువు నే వాడికి గూడా రాకూడదు ముకుందా'' నిలిపిస్తూ అన్నాడు రంగనాధం.

''అందుకే రంగనాధం ఎంతో ఆలోచించే '' హోం ఫర్ ది ఏజ్డ్'' విషయం నీ వద్ద ప్రస్తావించాను. చేరమని ప్రోత్సహించాను. ఎందుకో తెలుసా? ఈ ప్రాపంచిక విషాదాలనుండీఏకాకితనం నుండీ నీవు క్రమంగా బయటపడగలుగుతావ్. ఆ నమ్మకం నాకుంది రంగనాధం'' మిత్రుడివైపు ఆప్యాయంగా చూస్తూ అన్నాడు ముకుందరావు.

''ప్రయత్నిస్తాను ముకుందా. నిజానికి మీ వదిన మ్మతోనే నేనూ మరణించాను. బయట తిరుగుతు న్నాను కాబట్టి బ్రతికున్న వాడి క్రిందే జమవేస్తున్నారు అంతే''

''లేదు రంగనాధం. నీవెంత గుండెకోతతో జీవి స్తున్నావో నాకు తెల్సు. పద చీకటి పడబోతున్నది'' లేచి ముందుకు నడిచాడు ముకుందరావు. వేదనా భరిత హృదయంతో అనుసరించాడు రంగనాధం.

★★ ★★ ★★ ★★ ★★

రంగనాధం రిటైర్ అయి సరిగ్గా నెలరోజులైంది. పెద్ద కొడుకు శేఖర్ చిన్న కొడుకు మోహన్ ఇరువు రూ కూడబలక్కున్నట్లుగా ఆనాడే ఇంటికి వచ్చారు. ఒంటరివాడైన తండ్రి ఎట్లా ఉన్నాడో అని పరామ ర్శించకపోవటమటుంచి ఆ ఇరువురూ ఇంటి ముఖం చూసి అప్పటికి రెండు మాసాలపైనే అయింది. అను భవంలోని విషయమే గనుక వాళ్ళ రాకపోకలు రంగ నాధాన్ని అంతగా బాధించలేదు. కాకపోతే తనయుల బాధ్యతా రాహిత్య జీవితం పట్లా, భ్రష్టులౌతున్న తీరు పట్లా కన్నతండ్రిగా రంగనాధం పడే క్షోభ ఒక్క రోజులో తీరేది కాదు. ప్రేగు బంధం అది. తీసేసు కొంటే తీరిపోయేది కాదు. వచ్చిన ఇద్దరు కొడుకుల్లో కనీసం ఒక్కడైనా ''నాన్నా బాగున్నావా? ఆరోగ్యం ఎట్లా ఉంది?'' అన్న పరామర్శ చేయనందుకు తన ఒంటరి బ్రతుకు గూర్చిన ఆలోచనే వాళ్ళకు కలగనం దుకు రంగనాధం మనసు కకావికలైపోయింది. శరీరమ నే పంజరం నుండి ఇంకా ఆ జీవి తన్నెందుకు వదిలి పెట్టిపోదో అన్న ఆక్రోశంతో ఆయన ఆత్మ విలవిల్లాడి పోయింది. ఇంతకాలం జీవితం ఇహలోక బంధాలతోనే వ్యర్ధమైంది. ఇహముందైనా ఆధ్యాత్మిక ఆలోచనల్తో బ్రతుకును సార్ధకం చేసుకోవాలన్న

భావం రంగనాధం హృదయంలో పీఠం వేసేది తరచు గా. అయితే ఎప్పటికప్పుడు ముసురుకొచ్చే ఏవో సమ స్యలతో ఈభావానికి అంతరాయం ఏర్పడటం రంగ నాధానికి అంతులేని వేదనను కల్గించేది. భర్తగా, తండ్రి గా ఏనాడో తాను పరాజయం పొందాడు. ఇప్పుడు భగవంతుడు ప్రసాదించిన ఈ జన్మను భగవదర్పిత దిశగా మళ్ళించుకోవాలన్న ప్రయత్నంలోనూ తాను విఫలుడవుతున్నాడు. అంటే వ్యక్తిగా గూడా తన బ్రతు కు వ్యర్ధమైపోయిందన్న మాట. మానవ జీవితంలోని ముఖ్యపరిణామ దశలైన వ్యక్తి, భర్త, తండ్రి మూడు రూపాల్లోనూ కొరగాని వాడు గానే మిగిలిపోయాడు తను. ఎడతెరిపి లేని ఆలోచనల్తో రంగనాధం మనసు కూరుకుపోయింది. దిక్కు తోచనట్లు శూన్యంలోకి చూస్తూ ఉండిపోయాడు.

**డా. పి.వి. రమణ**

''డబ్బు ఎక్కడ దాచావ్'' పెద్ద కొడుకు శేఖర్ ప్రశ్నించిన తీరుతో రంగనాధం ఖిన్నుడైనాడు. తండ్రి ని గౌరవించాలన్న ఆలోచనే వాడిలో కలగనందుకు మరింత నైరాశ్యం చెందాడు.

''మాట్లాడవేం?'' చిన్న కొడుకు మోహన్ గద మాయింపు.

''ఏ డబ్బు?'' నిర్వేదంగా అడిగాడు రంగనాధం.

''నాటకాలాడకు. నీవు రిటైరయ్యాక వచ్చిన డబ్బు. ఎక్కడ దాచావ్ ఆ ఏభై వేలు?'' శేఖర్ కంఠంలో మరింత కరకుతనం.

''ఇల్లంతా వెదికాం. ఎక్కడ దాచావ్? త్వరగా చెప్పు?'' వేగిరపాటుతో ప్రశ్నించాడు మోహన్.

రంగనాధం ఓసారి ఇరువురి తనయుల ముఖాల వైపు పరిశీలనగా చూశాడు. తన రక్తం పంచుకొని జన్మ నెత్తిన పిల్లలు ఇంత మర్యాదారహితంగా కుసం స్కారంగా కరకుగా ఎట్లా ప్రవర్తించగల్గుతున్నారు తనతో? ఇంత మొరటుగా, కిరాతంగా తనతో ఎట్లా వ్యవహరించగల్గుతున్నారు? డబ్బు అంత పాపిష్ఠి లేక తన రక్తంలోనే దోషమేమైనా ఉందా?'' ఆ తో తల్లడిల్లిపోతున్నాడు రంగనాధం.

''ఆ డబ్బు ఎక్కడ పెట్టావో చెప్తావా లే శేఖర్ తిరిగి రెట్టించాడు.

''త్వరగా చెప్పు'' అన్నకు వంత పాడుతున్న మోహన్.

''ఏం చేస్తారు ఆ ధనాన్ని?'' నిర్లిప్తంగా నిర గా ప్రశ్నించాడు రంగనాధం. శేఖర్ మోహన్ ఇ రూ ఒకే శృతిలో పెద్ద పెట్టున నవ్వారు. '' పిచ్చివాడివా నువ్వు?'' అన్నట్లు తండ్రివైపు పరిహాసంగా చూశారు.

''డబ్బు ఏం చేస్తారు ఎవరైనా! అవసరాలకు కొంటారు'' నవ్వుతూనే నిర్లక్ష్యంగా జవాబిచ శేఖర్.

''ఏమిటి మీ అవసరాలు?'' రంగనాధంలో నిబ్బరం.

''వ్యాపారం చేస్తాం'' మోహన్ బదులిచ ధీమాగా.

''ఏం వ్యాపారం చేస్తారు?''

''అన్నీ నీకు చెప్పాలా? మా ఇష్టమొచ్చిన రం చేసుకొంటాం'' అసహనంగా, అరిచినట్లు అన్నాడు శేఖర్.

''సరే. ఆ డబ్బు మీకెందుకివ్వాలి నేను? కష్టపడ్డారని ఆ డబ్బును ఆశిస్తున్నారు?ఇరువురి కుల్నీ పరిశీలిస్తూ ప్రశ్నించాడు రంగనాధం.

అవమానంతో గుండెలు కోసుకుపోతున్నా, తో మనసు దహించుకుపోతున్నా భరించాల్సిన ప రంగనాధానిది.

''ఆ డబ్బుపై మాకు హక్కుంది'' ఇరువ ఒకే మారు సమాధానమిచ్చారు.

''ఎట్లా ఉంది హక్కు?''

''మేం నీ కొడుకులం గాబట్టే'' స్వరం చెప్పాడు మోహన్.

''ఈ విషయం మీకిప్పుడే గుర్తుకొచ్చిందా డబ్బు నా స్వార్జితం. కష్టార్జితం. మీకిచ్చి దుర్విని పర్చను'' సుస్పష్టంగా అన్నాడు రంగనాధం.

''స్వార్జితమైనా, పిత్రార్జితమైనా మాకు తీరుతుంది, చచ్చేప్పుడు కట్టుకుపోతావా?'' గా అడిగాడు శేఖర్.

''చచ్చేంతవరకైనా బ్రతకాలిగా?''

''ఇప్పుడు నీవు బ్రతక్కపోతే ఎవడేడ్చాడు?'' పరిహాసం చేశాడు మోహన్.

''ఏమైనా ఆ డబ్బు మీకివ్వను'' నిర్ధారణగా పలికాడు రంగనాథం.

''ఇవ్వకపోతే చస్తావ్'' శేఖర్ హెచ్చరించాడు.

''ఎందుకు చచ్చిపోతార్ మా చేతుల్లో. ఆ డబ్బిచ్చెయి. మేం వెళ్ళిపోతాం'' అన్నకు వత్తాసుగా అన్నాడు మోహన్.

ఉగ్గపట్టుకొన్న దుఃఖం ప్రవాహం పొంగులా వెళ్ళుకొచ్చింది రంగనాథం గొంతు నుండి. ఎంత స్వాధీనంలో ఉంచుకుందామనుకొన్నా మనసు అదుపుతప్పిపోతూ ఉంది. కొడుకులు కోరుతున్నట్లు ఆ చావైనా రానందుకు తల్లడిల్లిపోయాడు. ప్రేగు తెంచుకొని పుట్టినంత మాత్రాన గౌరవాభిమానాలు ఉండాలని ఏముందివృద్ధాప్యమే దుర్భరం. అందునా మలిసంధ్యా జీవితంలో సంతానం నుండి ఆదరణ కరువైనప్పుడు ఆ అవస్థ భరింపరానిదే అవుతుంది. తాము తినకుండా బిడ్డలకు పెట్టి తృప్తిపడే తల్లిదండ్రులకు ఆఖరి రోజుల్లో తినగా మిగిలిన తిండైనా పెట్టలేని కొడుకులు డబ్బు కోసం తండ్రినే హింసించే కొడుకులు వీళ్ళ దుశ్చేష్టితాల్నీ, దుర్మార్గాలనూ భరించటం ఏ తల్లిదండ్రులకైనా నరకమే అవుతుంది. ఈ కడుపు క్షోభను భరించటం ఎంతటివాడికైనా కష్టసాధ్యమే అవుతుంది. అనుబంధాలు, ఆత్మీయతలు, రక్తబంధా లు ఇంతగా అవమానింపబడటం, అవసానదశలో ఆస రా ఉండాల్సిన సంతానం రాక్షసుల్లా ప్రవర్తించటం. తల్లిదండ్రులు బ్రతికుండగానే శవపేటికకు సన్నాహాలు చేయటం ఎంత బాధాకరమైన విషయం. ఎడ తెరిపి లేకుండా ముసురుకొంటున్న ఆలోచనల్లో రంగ నాథం సతమతమైపోయాడు. చుట్టూ వ్యాపిస్తున్న పొగమంచు భ్రాంతి తెరల మధ్య తెగిపోతున్న రక్తబంధాల విలువల మల్లె పొదల మధ్య చిక్కగా పేరుకొంటున్న నిరాశా చీకటి విషాదవలయాల మధ్య దిక్కుతోచక విలవిల్లాడిపోయాడు రంగనాథం.

''మర్యాదగా అడుగుతున్న కొద్దీ మౌనం వహిస్తున్నావ్. ఆ డబ్బు మా చేతికివ్వకపోతే ముక్కెలిరగతంతాం'' శేఖర్ రౌద్రరూపం దాల్చాడు.

''మాటల్తో వినే ఘటం కాదురా ఇది. నాలుగు తగిలిస్తే గాని దారికి రాడు'' మోహన్ తండ్రివైపు రెండడుగులు వేశాడు.

''ఇప్పుడు నీ తల్లో జేజెమ్మ చెప్తుంది'' అంటూ గుప్పిట బిగించి రంగనాథం దవడ మీద గుద్దాడు బలంగా. రంగనాథం కళ్ళ ముందు చీకట్లు కమ్మాయి శేఖర్ కొట్టిన దెబ్బకు దవడ పళ్ళన్నీ కదిలిపోయినట్లు బాధతో లుంగలు చుట్టుకుపోయాడు రంగనాథం.

''ఇప్పుడిక్కడైనా ఆ డబ్బు ఎక్కడ దాచావో చెప్పకపోతే ఏం జేస్తామో?'' అన్నట్టే బాధను ఏదో విస్మా అన్నాడు మోహన్.

''మీ వంటి దుర్మార్గులకు ఆ డబ్బు మాత్రం ఇవ్వను. నా ప్రాణం పోయినా సరే'' బాధను దిగమింగుకుంటూ అన్నాడు రంగనాథం.

''మళ్ళీ అదే మాట. అయితే చావు'' తండ్రి డొక్కలో కాలితో తన్నాడు మోహన్. ఆ తన్నుకు కడుపులో పేగులు తెగినట్లై విలవిల్లాడిపోయాడు రంగనాథం. కడుపుపట్టుకొని కూలబడిపోయాడు.



ప్రాణం పోతున్నట్లుగా ఆపశోపాలు పడిపోతున్న రంగనాథం జుట్టు పడిపట్టుకొని అన్నాడు శేఖర్.

''ఇంకా మొండికేస్తే చచ్చి తీర్తావ్. చెప్పు డబ్బెక్కడ దాచావ్'' బదులు చెప్పే శక్తి లేనట్లు నిశ్చేతనంగా కూలబడే ఉన్నాడు రంగనాథం.

''మరో నాలుగు తగిలిద్దాం. అప్పుడు గాని చెప్పడు'' ముందుకు వచ్చి రంగనాథం ఎడం భుజం మీద మరోసారి బలంగా తన్నాడు మోహన్. ఆ తాకిడికి రంగనాథం ఆర్తనాదం చేస్తూ గోడవారగా పడిపోయాడు. గోడకు కొట్టుకున్నందువల్ల తల చిట్లి కారిన రక్తం రంగనాథం ముఖం మీదికి ప్రాకి బొట్లు బొట్లుగా నేలకు జారుతూ ఉంది. పడిపోయిన అతని శరీరంలో ఎటువంటి కదలికా లేదు. జీవన మూల్యాల ముఖచిత్రం మీద వారసత్వం చిందించిన నెత్తుటి భీభత్సం. అనాది అనుబంధ సాంప్రదాయ పునాది మెడచుట్టూ బిగుసుకుపోతున్న ఉరి. శిధిలమవుతున్న సృష్టి. కూర్చున్న కొమ్మనే నరుక్కొనే నరుడే పాలిచ్చిన రొమ్మునే పిడిగుద్దులతో నిర్జీవం చేసే ఘనుడా... పడి ఉన్న రంగనాథం దేహంపై విషాదా శీస్సుల్ని వర్షిస్తున్న పితృదేవతా విహార మేఘాలు...


''చచ్చాడట్లుందిరా'' రంగనాథాన్ని కదిపి పరిశీలించిన శేఖర్ గాభరాగా అన్నాడు.

''సరిగ్గా చూడరా. నిజంగా చస్తే మనపని సున్నానే'' ఆరాటపడుతూ అన్నాడు మోహన్. చైతన్యరహితమై ఉన్న రంగనాథం శరీరాన్ని అటు ఇటూ కదిలించి చూశాడు శేఖర్. చెవులు సాగదీసి చూశాడు. రంగనాథంలో ఎటువంటి కదలికా లేదు. ఆ ఇద్దరు కొడుకుల్లో తీవ్ర నిరాశతో పాటు సన్నగా అల్లుకుపోతున్న ఆందోళన, భయం. ఆ భయం తండ్రికేదో అయినందుకు కాదు. ఆశపడ్డ డబ్బు తమకు అందకుండా పోతుందేమోననే. ఇన్నివేల మానవ పరిణామ సంస్కార వికాసంలో స్వార్ధపురక్తంతో తడిసి భీభత్స దిష్టి బొమ్మల్లా మమతల పొదుగును తెగ్గోసే కిరాతక చురకత్తుల్లా మానవ చరిత్రను మైలపర్చే కుటిల వ్యూహా కోరల్లా పితృస్థాన శిరస్సు మెడచుట్టూ ఉరి బిగించే ముళ్ళ చేతుల్లా శాంతి హృదయంలో ఎర్రని గాయాల్లా ఆ ఇద్దరు కొడుకులూ వికారంగా, క్రూరంగా నిలబడి ఉన్నారు.

''రంగనాథం... రంగనాథం...'' ఇంటి బయట నిలబడి పిలుస్తున్న ముకుందరావు. ముకుందరావు రాక గమనించిన శేఖర్, మోహన్‌లిరువురూ క్షణమైనా ఆలస్యం చేయక పెరటి తలుపు తీసికొని బయటికి పరుగెత్తారు. లోనికొచ్చిన ముకుందరావు నేల మీద రంగనాథం పడివున్న తీరు చూసి అవాక్కై నిలబడిపోయాడు క్షణకాలం. రంగనాథానికి ఏమైందోనన్న భావంతో ముకుందరావు మనసు కొట్టుకులాడిపోయింది. రంగనాథం ముందుకు వెళ్ళి బిగ్గరగా పిల్చి చూశాడు. భుజం పట్టుకొని ఊపి చూశాడు ముకుందరావు. రంగనాథంలో ఏ కదలికా లేదు. ముకుందరావు మనసులో ఎన్నో సందేహాలు. లోనికెళ్ళి గ్లాసుతో నీళ్ళు తెచ్చి ముంగాళ్ళపై కూర్చుని రంగనాథం ముఖంపై చిలకరించాడు. తడి గుడ్డను రంగనాథం నుదిటి మీద ఉంచాడు ముకుందరావు. రంగనాథం మూసుకుపోయిన కనురెప్పల మబ్బుల్లో రవ్వంత కదలిక. బిగుసుకుపోయిన పెదాలు సూదిమొనంతగా విడివడుతున్నట్లు సంకేతం. గడ్డకట్టిన దేహం స్పర్శానుభూతి చేతనను తిరిగి పొందుతున్నట్లు లీలగా ధ్వనిస్తున్న ఊపిరి లయలు. నిశ్శబ్దంలో కూరుకుపోయిన రంగనాథం ఆలోచనాశక్తికి తిరిగి ప్రాణస్పందన. సమాధి స్థితి అవస్థ నుండి రంగనాథం మెలకువలోనికొస్తున్నాడు. ముకుందరావు మనసు తేలికపడింది. మౌన జలపాతరోదనలా కన్పిస్తున్నాడు రంగనాథం అతడికి. బాధాగ్ని వర్షంతో అంతరంగాన్ని నింపుకొన్న జ్వాలాకేతనంగా మెరుస్తూ రోదిస్తూ అగ్నిపర్వత వ్యధార్ద్రలావాల ఖండి చేతుల దీన శిరస్సులా విచిత్రంగా విషాదంగా రంగనాథం. బ్రతుకు శాపాన్ని నెత్తికెత్తుకొని ఇంకిపోయిన చైతన్యదీన దేహంతో రంగనాథం. తడిసి చల్లారిన దీపంలా. జీవిత శాపంలా రంగనాథం.

''రంగనాథం.... రంగనాథం ఇటు చూడు. నేను ముకుందాన్ని'' శూన్యంలోకి చూస్తూ అంతులేని ప్రతీక్షణతో ఉండిపోయిన రంగనాథాన్ని సున్నితంగా తడుతూ ముకుందరావు.

''ముకుందా. నీవా'' శతాబ్దాలుగా ఘనీభవించిన ఆర్ద్రత ద్రవించి వొలికినట్లుగా మరణ పాశం పట్టు నుండి వ్రేలాడే కాలం గోళ్ళ సందు నుండి జారిపడ్డంత బేలగా అన్నాడు రంగనాథం.




''డాక్టర్ని పిల్చుకువస్తానుండు'' కదలబోయాడు ముకుందరావు.

''వద్దు ముకుందావద్దు. నీవిక్కడే ఉండు. నాకేం కాలేదు'' ఆర్తిగా, అభ్యర్ధనగా అన్నాడు రంగనాథం.

''నుదుటి మీద ఈ నెత్తుటి చారికలేమిటి ఏమైంది?''

మౌనంగా ఉండిపోయాడు రంగనాథం క్షణకాలం అనంత అలసట నుండి కొద్దిగా సేదతీరుతున్నట్లనిపిస్తున్నది.

''ముకుందా... ఈపడటమే శాశ్వతమైతే ఎంత బాగుండేది? ఎందుకు తిరిగి స్పృహలోకి రప్పించావు? శాశ్వత నిద్రా తల్పం మీద ఉన్న వాడిని మళ్ళీ ఈ ముళ్ళ బాటకు ఈడ్చుకొచ్చావెందుకు? మనం పంచి ఇచ్చిన రక్తమే మన మీద పగబడుతుంటే మనం ఇచ్చిన రూపమే మన మీద తిరగబడుతుంటే చావును కోరుతూ హింస చెడుతూంటే కన్నవాళ్ళు బ్రతికి ఏం ప్రయోజనం ముకుందా. ఊహల మీద ఊగటం ఎంత మధురంగా ఉంటుందో. వాస్తవాల అనుభవం అంత చేదుగా ఉంటుంది. కమ్ముకుపోతున్న విషాద నీడల మధ్య తెగిపడ్డ విశ్వాసాల మధ్య దిగంత రేఖ చివర కొసన చిక్కుపడ్డ జీవన మూల్యాల కడ ఊపిరుల మధ్య స్వప్నాల పాద ముద్రలు లెక్కించు కొంటూ రంగనాథం.


ఇంటి బయట జీపు ఆగిన శబ్దం. రంగనాథం ముకుందరావులు గడపదాటి తమవైపుకే వస్తున్న పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ వైపు చూస్తుండిపోయారు ఆశ్చర్యంగా.

''రంగనాథంగారూ!'' ఇరువుర్నీ చూస్తూ అడిగాడు ఇన్స్‌పెక్టర్.

''వీరే'' రంగనాథాన్ని చూపించాడు ముకుందరావు.

''ఐ.సీ. క్షమించండి రంగనాథం గారూ. మీ కొడుకులిద్దరూ మిమ్మల్ని నిర్బంధించి హింసిస్తున్నట్లు ఎవరో పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి చెప్పారు. దీనికితోడు మీ ఇంటి వెనుక గుమ్మం నుండి ఆదరాబాదరగా బయటపడుతున్న మీ కొడుకులిద్దర్నీ అనుమానించి స్టేషన్‌కు తీసుకు వచ్చారు మా కానిస్టేబుల్స్. ఎన్నో నేరాల్తో సంబంధం ఉంది వాళ్ళకు. చాలాసార్లు మా నిర్బంధంలో గూడా ఉన్నారుఇంటరాగేషన్‌లో వాళ్ళే చెప్పారు. మీ వద్ద ఉన్న గ్రాట్యుయటీ డబ్బులు కోసం మిమ్మల్ని వేధించినట్లు, వాళ్ళ దెబ్బలకు మీరు మరణించినట్లూను. బహుశ మీరు చనిపోయారన్న భయంతోనే వాళ్ళు పారిపోతూ పట్టుబడి, ఉంటారు. మీరు కంప్లైంట్ వ్రాసిస్తే తగిన శిక్ష మీ కొడుకులకు పడేట్లుగా చూస్తాను'' సంగ్రహంగా పోలీస్ పరిభాషలో వివరించాడు ఇన్స్‌పెక్టర్.

''నీ కొడుకుల దుర్మార్గమా ఇది రంగ నాథం. ఎంతగా హింసించారు? ఈ కిరాతకుల్ని ఇహ విడిచి పెట్టగూడదు. తండ్రిని హింసించే వాళ్ళకు పుట్టగతులుండవు. ఇన్స్‌పెక్టర్ గారడినట్లుగా కంప్లైంట్ రాసి




వ్వు'' సలహా ఇచ్చాడు ముకుందరావు.

''మవ్వొక్క నిముషం ఆగు ముకుందా. ఇన్స్పెక్టర్‌గారూ అపురూపంగా పెంచాను వాళ్ళని. కానీ వాళ్ళు మాత్రం రక్తం పంచుకొన్న తనయుల్లా వ్యవహరించలేదు. మురిపెంగా ఎత్తుకొన్నప్పుడు గుండెల మీద చిరుపాదాల్తో తన్నారు వీళ్ళు చిన్నప్పుడు. మురిసిపోయాను. ఇప్పుడూ అంతే. నా దృష్టిలో వాళ్ళు తనయులే గాని విరోధులు కారు. అందువల్ల... నన్ను మీరు మన్నించాలి. ఇది తండ్రీకొడుకుల స్వంత వ్యవహారం. కక్షలు, కావేశాలు కంప్లైంట్లకిక్కడ స్థానం లేదు. మీరు వత్తిడి పెట్టరనే నా ఆశ''

''మీకున్నంత ఉదారబుద్ధి మీ కొడుకులకూ ఉంటే ఎంత బాగుండేది మాస్టరు గారూ!'' నమస్కరించి వెనుదిరిగాడు ఇన్స్పెక్టర్.

''రంగనాథం నీ ప్రాణానికే ఎసరు పెట్టిన ఆ దుర్మార్గుల మీద ఇంకా కనికరం చూపుతున్నావా వాళ్ళు మారతారన్న ఆశ ఇంకా నీకుండటమే ఆశ్చర్యం'' స్నేహభావంతో అన్నాడు ముకుంద రావు.

''ముకుందా. సాంప్రదాయ పునాదులే కదిలిపోతున్నప్పుడు వ్యక్తిగత ఆశలు, అనుభవాలు పట్టించుకొనే వికావు. సరస్సు అంతా విషపూరితమై పోయినప్పుడు మనవైపు నీటి క్కూడా విషమంటిందా అన్న ఆలోచన అవివేకం. సరైన వైద్యం సకాలంలో చేయించలేక సుభద్ర ఆకాల మృతికి కారణమై ''భర్త''గా ఏనాడో చచ్చిపోయాను నేను ప్రయోజకులైన కొడుకుల్ని సమాజానికి అందించలేనందుకు ''తండ్రి'' గానూ మరణించాను. మానవాళికి నా నుండి ఎటువంటి సహకారం అందలేదు. కుమ్మరి పురుగులా నాకు నేనుగానే జీవిస్తూ వచ్చాను. అందువల్ల ''వ్యక్తి''గానూ ఏనాడో చచ్చిపోయాను. ఈమలి సంధ్యలో కొడుకులు ఉండీ ''ఏజ్డ్‌హోం'' లో అనాధగా చేరబోతూ మరో సారి చచ్చిపోతున్నాను. ఇన్నిసార్లు జీవన గమనంలో చచ్చిపోయిన నాడికి వేరే వాళ్ళను దండించే హక్కు, అర్హతా ఎట్లా ఉంటాయి ముకుందా? నీ వద్ద ఉంచిన నా గ్రాట్యుయిటీ సొమ్ము ఏభైవేలూ 'హోం ఫర్ ది ఏజ్డ్'కి విరాళంగా ఇస్తాను. ఈ జన్మకు సార్ధకత ఇదొక్కటే ముకుందా''. వ్యక్తిగా గూడా తాను మరణించినట్లు రంగనాథం తనకు తానుగా అంగీకరిస్తున్నప్పుడు ఇహ నా వ్యాఖ్యానంతో పనేముంది? అనంత బంధం నుండీ ఆశల స్వప్నాల నిశీధుల్నుండీ, బ్రతుకు తుఫాను బీభత్స అంచుల్నుండీ క్రమంగా బయట పడుతున్నట్లుగా అన్పిస్తున్నది రంగనాథానికి. రంగనాథం వైపు అనునయంగా చూస్తూ ఉండిపోయాడు ముకుందరావు. ◆


# మీ జాతక ఫలాలకోసం అడగండి

☎ 0011 222 222 0+□□

పైన ఇచ్చిన మొత్తం పదకొండు అంకెలకు మీ సూర్యరాశికి ఎదురుగా ఇచ్చిన రెండు అంకెలను కలిపి వరుసగా డయల్ చేయండి.

51 మేషం
52 వృషభం
53 మిథునం
54 కర్కాటకం
55 సింహం
56 కన్య
57 తుల
58 వృశ్చికం
59 ధనుస్సు
60 మకరం
61 కుంభం
62 మీనం

భవిష్య ఫోన్ కొత్త

వ్యక్తిగత వారఫలాలు

మనో భవిష్యవాణి

మనో విశ్లేషణ ద్వారా మీ భవిష్యత్తుని తెలుసుకోండి.
☎ 0011 222 222 075

రాశికలయిక

మీరు, మీ జీవిత భాగస్వామి ఒకరి కొకరు సరిపడతారో లేదో తెలుసుకోండి.
☎ 0011 222 222 069

పక్షి శాస్త్రం

కార్డులలో మీ వ్యక్తిగత జాతక ఫలాలు కనుక్కోండి.
☎ 0011 222 222 070

ఇది ఇంటర్నేషనల్ కాల్. స్టాండర్డ్ టారిఫ్‌లు వర్తిస్తాయి. యమ్ & ఎ, యు.యస్.ఎ.